# అభిమానం

రచన :
శ్రీ. ఎ. వి. సీతారామమూర్తి.

'తమ్ముడూ వచ్చావా? నీకోసమే ఎదురుచూస్తున్నాను. ఎన్నాళ్ళయింది నిన్ను చూసి! కన్నులు కాయలు కాశాయనుకో!'

తేనెలొలికే ఆ మాటలలోని ఆప్యాయత నాకు స్పష్టంగా గోచరించింది. నిజంగా ఎన్నాళ్లయింది!! కానీ... యీ అపూర్వ అనుబంధము, బంధుత్వము అలాంటిది_ మూడు నెలలు! కానీ ఆ శుభవార్త తెల్సిననాటినుండి మూడు యుగాలు! చూడాలి!! మనిషిలో ఏం మార్పు వచ్చిందో? మనిషిలో ఆతృత. మనసులోని ఆవేదన అధికమైంది.

భారత స్త్రీకి వివాహమంతటి పవిత్రమైన శుభకార్యమింకొకటి లేదు. కానీ అది అందరి సమ్మతమై వేడుకగా జరిగిననాడే దానిలోని అందము, ఆనందము మాధుర్యమూను_మధురానుభూతులలో తేలియాడే నూతనదంపతులను చూడాలని, ఆ ఆనందం వారి కనుకొలుకుల్లో మెదులుతుంటే చూసి ఆనందించాలని బంధువులకు, తెలిసినవారికీ ఎవరికి వుండదు? కానీ_ఆ అదృష్టానికి ఆమె, నేను కూడ నోచుకోలేదనిపిస్తుంది.

తను_కన్నవారికి దూరంగా _ తెల్సినవారికీ, స్నేహితులకు దూరంగా _ దూరంగా _ వచ్చినవానిని చేసుకొంది_! ఎవరికి దూరమైనా ఆ కళ్యాణచక్రవర్తే వారి కళ్యాణాన్ని జరిపించాడు_అందుకే అతనికి ధన్యవాదాలర్పించుకోవాలి!

ఒక్కసారి మనిషిని తేరిపార పరికించాను_నోటంట మాటలు కరువైనాయి ఆ క్షణాన్న_ఏదో వింత తేజస్సును చూసినట్లు _ ఆనందపుటందాన్నీ, అనురాగాన్నీ పొందుతున్నట్లు_

'ఎందుకో మనుష్యులమధ్య యీ అప్యాయత, అర్థంకాని యీ అనుబంధము_' అనిపిస్తూంటుంది అప్పుడప్పుడు. నిజంగా అదేకరువైతే మానవజాతికి నరకంతప్ప మరొకటి లేదనుకుంటాను_నాలో కలిగిన యీ భావం కవిత్వంకాదు, నేను కల్పించుకున్నదీ కాదు. స్నేహం, భక్తి సంతోషము, బాధ_ఇవెంత నిజమో అదీ అంతే నిజం_ఏదో అందరి ఆనందం! కుమారిగా కన్న శ్రీమతిగా నే ఎంతో నిండుగావుందామె_ఇద్దరి కనులు, మనసులు సంతోషంతో పురకలు వేశాయా సమయాన్న_

'మీ ఆరోగ్యమెలావుంది? ఏమాత్రమైనా వళ్ళు చేశారా? చూడాలనివుంది_ఇద్దరూ వచ్చెయ్యకూడదూ? ముఖ్యంగా మీలో యేలోటూ వుండకూడదు_అంతా బావగారిదే బాధ్యత_' నే నామెకు పెళ్లయినతర్వాత మొదటిసారిగా వ్రాసిన వుత్తరంలోని విషయాలు జ్ఞప్తికివచ్చి నవ్వుకున్నాను. ఏలోపమూ లేదు. ఎంతో హుందాదాగా వుంది! నిజానికి బావగారంతటి అదృష్టవంతులు లేరేమో!

'మాట్లాడవేం తమ్ముడూ! కూర్చో_' చల్లని వెన్నెలలో ఆ చిన్న డాబాపై ఖాళీకుర్చీ జాలిగ చూసింది_ చందమామ యిటు భూమినీ అటు ఆకాశాన్నీ అందుకోలేక విశ్రాంతిగా ప్రశాంతతలో కూర్చున్న మాయిద్దరి వంకా ఆశగా చూస్తున్నాడు_

'తమ్ముడూ నీకు ముందుగా చెప్పలేదనీ కనీసం లెటర్ద్వారా తెలియపర్చడమైనా చాల ఆలస్యం చేశానని కోపం లేదుగదా! పరిస్థితులట్లాంటివి_మరేమీ అనుకోవుకదూ! అయినా నీకు తెలియందేముంది? అంతటి వివాహమహోత్సవంలోనూ నిజంగా నాకెంతో దుఃఖమనిపించింది. అయినవారికి, స్నేహితులకుదూరంగా ఏదో తీరని అపచారం చేసినవానిలా నా బాగుకోసం, నా స్వలాభంకోసం యీ వివాహం _ చేసుకున్నాను. తమ్ముడూ పరిస్థితుల ప్రభావం మనిషిని ఎంతటి స్థితికైనా తీసుకురాగలదు. మనకున్న కొద్ది సంవత్సరాల పరిచయంలోనూ నా అభిరుచులు, ఆశలు నీకు తెలియనివేమున్నాయి?_'

నిజమే! ఎంత స్వంత తమ్ముణ్ణి కాకపోయినా నాకు చెప్పని విషయమంటూ వుండేదికాదు. ఆమెనుండి అంతటి అభిమానము, ఆప్యాయత పుంజుకున్న నాకు ఒక్కొక్కప్పుడు అనిపిస్తూంటుంది. నాలో యేముందని? నాఘనత ఏమిటని_ ఏమిటో! ఎరుగరాని దా బంధుత్వం! అలాంటి కలయికలు చాల అరుదనుకుంటాను _ క్లాసుమేట్సుగా కలిశాము_హృదయాంతరంగాలలోని విషయాలు మాట్లాడుకుంటున్నాము_మా స్నేహం, మా కల[illegible]క, అటువంటివి_

For Quality and
Distinctive Printing ....

Malticolour Labels and
Photo Offset Calendars and
Reproductions of Extachrome
Colour Transparencies of Calendars.

Printed On up-Todate
Multicolour High Speed
Automatic Rotary Offset
Printing Machines.

*Please Consult:*

**THE CORONATION LITHO WORKS**

P.B. NO. 2 :: SIVAKASI (S.I.)

Phone : 54 & 254 Estd : 1936 Grams : "CORONATION"

Branch Office :

**" THANJAI ILLAM " Ist Floor, 3. Sami Reddy St ,**

**EGMORE, :: MADRAS-8**

Phone : 87818

''బాబూ! ఏం చదువుతున్నావ్!'

ఆమె హిందీ ప్రైవేట్‌లో మొదటిసారిగా అడిగిన ప్రశ్న-'యస్సెల్సీ పాసయ్యావండీ'

'ఇంత చిన్నవయసులోనే అన్నట్లు ఆశ్చర్యం కనబర్చింది-'మంచిదమ్మా - ఇంతకీ మీ యిల్లెక్కడ?'

క్రాస్ ఎగ్జామినేషన్‌లా ఫీలైనా చెప్పాను-ఆమె ముఖం వికసించినట్లయింది.

'మాయింటికి దగ్గరేనన్నమాట! ఎప్పుడూ చూడలేదే! అయితే నాకు రోజూ తోడుంటావన్నమాట!'

నాకదోలా అన్పించింది. అప్పట్లో ఆడవారిని చూడ్డమన్నా, మాట్లాడటమన్నా ఎంతో. భయంగానూ యిబ్బందిగానూ వుండేది. ఆవిడ చూపేచనువు క్రమంగా వన్నా అభిప్రాయాలను దూరంచేసింది. మా స్నేహాలత నాటిన నాటినుండి క్రమంగా చిక్కగా అల్లుకుపోయింది. ఆ సాయంకాలపు భాషా విజ్ఞానం కోసం మేమిద్దరము కలిసి వెళ్ళి కలిసి 'వచ్చేవారిమి! వాళ్ళింట్లో నాకు ఎనలేని స్వాతంత్రయమూ చనువూ ఏర్పడ్డాయి-

తమ్ముడిగా ఆమె మనసులో స్థానాన్ని యేర్పరచుకున్నాను. అదొక జీవితమనిపిస్తుందిప్పటికీ-

ఒక్కరి నాన్నగారికి పరిచయం చేశాను-వినయంగా నమస్కరించింది. అదే మొదటిది-అదే చివరిదికూడ!

రోజులు గడుస్తున్నాయి. హిందీ మానేశాను. నా జీవితానికి హిందీ దూరమైనా తమ్ముడూ అన్న పిలుపు మాత్రం దూరంకాలేదు. అప్పుడప్పుడు వెళ్ళిచూసేవాడిని-

ఆకాశంలో-చంద్రుడు చుట్టూ చేరాయి. చుక్కలు దూరంగా సముద్రుడు ఘోషిస్తున్నాడు శాంతి లేదన్నట్లు-మానవులమధ్య మిగిలిన ఆనందంలో యిమిడిపోదామని సముద్రము పైనుండి గాల చల్లగా తాకుతూంది శరీరాలని-

—వెన్నెలలో ఆమె కళ్ళు మెరిశాయి చంద్రుడిని మించి-

'ఏం చెప్పను తమ్ముడూ! ఆడది తన జీవితంలో ముఖ్యంగా దేనిని కోరుకుంటుందో నేనూ దానినే

పోయిన్నాను. నా ఆశలు, నా కోరికలు వ్యర్థం కావటం ఇష్టంలేదు. నా స్వార్థంకోసం నేను చెయ్యవలసిన పనిని చేశాను–అదే నేను చేసిన తప్పు–

స్త్రీ తన భాగస్వామిని తనే స్వయంగా ఎన్నుకోవడం తప్పా? జీవితానికి ఆధారభూతుడూ శరీరంలో శరీరంగా, మనసులో మనసుగా మెలగవలసిన భర్తను ఎంచుకోవటం స్త్రీ చేసిన పొరపాటా? అది అనుభవజ్ఞులైన పెద్దలు నిర్ణయించవలసిన విషయం–కానీ వారే తప్పటడుగువేస్తే ఎలా? నిద్రపోతున్న స్త్రీయత్వం పురుషుడివల్ల మేల్కొంటుంది. ఆ పురుషుని ఆ స్త్రీ వదులుకోలేదు. అందుకే స్త్రీ తనహృదయాన్ని ఒకే వ్యక్తికి ఒకేసారి సమర్పిస్తుంది. కానీ యీ మాటలు సంఘానికి సామాన్యంగా కన్పిస్తాయి–చివరికి పిల్లలను తీర్చి దిద్దిన పెద్దలుకూడ అలాగే అన్పిస్తే ఎప్పటికీ స్త్రీ ఆశయాలు నెరవేరవు–స్త్రీ స్వతంత్రిస్తే తప్పు!

నావిషయంలో నేను పెద్దల సమక్షంలో నా ఆశలు నెరవేరాలని ఎంతగానో ప్రయత్నించిచూశా–కానీ ఫలితం శూన్యం–ఆడది స్వతంత్రించి అంతటి ఘనకార్యాన్ని సాధించలేదని భ్రమపడివుంటారు.

మనిషికి నిజంగా ఆదుపాజ్ఞలలో నిలిచే వివేకమే వుంటే కొన్ని శతాబ్దాలక్రిందటే ప్రపంచానికి శాంతి స్థిరమయ్యేది! కాని అది దండించి సాధించవలసిన విషయంకాదు. అది వ్యక్తిగతంగా రావాలి–పుట్టుకతో–

అంతే తమ్ముడూ! పెద్దవారిని చులకన చేయటం కాదు. నాపట్టుదలను నిరూపించుకున్నాను నా ఆనందాన్ని, గౌరవాన్ని వ్యక్తిగతంగా నిలబెట్టుకోగలిగాను. నిజానికి స్త్రీకి పుట్టినిల్లుమీదే మమకారం, అనురాగమూను–కాని తనకిష్టంలేనిభర్త పట్ల గౌరవాన్ని చూపలేదు కూడ! ప్రేమించిన వానిని వదలుకోనూలేదు. అందుకే మాపెళ్ళి తిరుపతిలో దేముడి సమక్షమున జరిగింది–'

ముఖంలోని భావాలు అస్పష్టంగా గోచరించాయి. కాటుక కళ్లలోని కన్నీరు తళుక్కున మెరిసింది. మనసులోని తీరని ఆవేదన స్పష్టమైంది.

× × ×

భోజనంచేసి చాలసేపైంది. గదిలో ఒక్కడనే పడుకుని కిటికీలోంచి చెట్ల ఆకుల కదలికను పరిశీలిస్తున్నాను. దీపవాలో పుస్తకాలు ఆశగా చూస్తున్నాయి. చదవాలనిపించలేదు. ఎందుకో–జీవితంలో నేర్చుకోవలసినవి మానవుడికి ఎన్నోవున్నాయేమో నేర్పలేనీ యీ, కాలేజి వాతావరణాన్ని చూస్తే విరక్తి కలుగుతూంది

ఈ సంఘటన రెండేళ్లనాటిది–పరిసరాలు ప్రశాంతంగావున్నా ఉక్కబాధనుండి దూరం చేయాలని ప్రయత్నించే ఫేనుధ్వని ఎంతోబాధ కలిగిస్తూంది. ముఖ్యంగా ఆలోచనలకు–అంతే! సుఖంకోరకు బాధపడకతప్పదు! ఆలోచనలు శాంతీ, విరామమూలేని అలలలావచ్చి పడుతున్నాయి.

ఆలోచించిన కొద్దీ సంతోషం! అందులోనేబాధ, అభిమానం, విరక్తి – అన్నీ యిమిడిపోయివున్నాయి – ఒక్కొక్కప్పుడు ఆవేదనకు, ఆందోళనకు. బాధకు గురియైన మనసు జీవితంమీద విరక్తిని పెంచుకుంటుంది. ఎందుకో? అవును–ఎందుకింత కష్టతరంగా వుంటుందీ మానవజీవితం? ఎందరికి న్యాయం చేకూర్చగలదీ మానవత్వం? మానసికాందోళనలు, మనోధైర్యాలు విరోధంతో ఢీకొంటూంటే ప్రతిఘాతిక శరీరంలోని జీవకణము, ప్రతిగుండెలోని రక్తబిందువు దహించుకు యిగిరిపోతూంటే–ఎందుకీ జీవితంమీది యీ మమత! అనిపిస్తుంది.


ఈ సంతోషము, యీ వెలుగు, యీ అభిమానము, యీ శాంతి యింత అందరానివి కావటం చేతనేగాబోలు All great Art is tragic – అన్నారు.

ఒక్కొక్కప్పుడు అనిపిస్తుంది. ఈ సామాన్య మానవులకే ఎంతో ఆనందము, మనశ్శాంతి–అని. దేవతలకు కూడ యీ స్వేచ్ఛ, హాయి. ప్రేమ, ఆనందము వుండవేమో! ప్రేమనే మాటలో ఎంత ఆనందం, ఎంతవిలువ, ఎంతటి స్వార్థం ఎంతటిభక్తి యిమిడివుందో ఎవరూ ఆశించినంతగా చెప్పలేరనుకుంటాను. మాతృప్రేమలోని గౌరవం, పితృప్రేమలోని భయం. భక్తి–సోదరప్రేమలోని వాత్సల్యం, సమభాగిని ప్రేమలోని ఆనందం, తన్మయత్వం, నిరీక్షణ కాంక్ష–ఎన్నో స్వర్గాల నధిరోహిస్తుంది. కానీ దేముడందుకే మానవుడిలో పాతలో, క్రొత్త, మంచి, చెడు పాపం, పుణ్యం, యొక్క మేలు కలయికను అందంగా సృష్టించాడు.

అర్థంలేని ఆలోచనలు నిశీథంలో దూరంగా వ్రేలాడుతూన్న నక్షత్రాలనందుకో జూస్తున్నాయి. చలం గారిమాటలు గుర్తుకొస్తున్నాయి.

'ఈ నక్షత్రాల కాంతివల్లనే మానవుడి హృదయంలో అర్థంకాని యీ అశాంతి– అని.

అధిక సాగుబడికి
వ్యవసాయ యంత్రపరికరములు



ఎల్ సీటీ ఇండస్ట్రీస్ సింగనల్లూరు పోస్టు
పోస్టు బాక్సు నెం. 384 కోయంబత్తూరు-5.

*

మా ఇతర క్రొత్త
తయారింపులు.

*

ఎల్ సిటి సెంట్రిఫ్యూగల్ పంపులు
మరియు
మోటారులు.

*

* ఎల్ సిటి గ్రైన్ క్రెషర్.
* ఎల్ సిటి రైస్ హల్లర్.
* ఎల్ సిటి హారో డ్రిల్స్.

*


కాలంలో కలసిపోయిన కొన్నిరోజుల తరువాత నిన్న నే ఆవిడ దగ్గరనుండి లెటర్ వచ్చింది. ముచ్చటైన ముత్యాల వరుసలాంటి అక్షరాలు చూసి కనులు ఆత్రంగా చదువ సాగాయి.

ప్రియమైన తమ్ముడికి!

బహుశః చాలరోజులైందనుకుంటూ నేను లెటర్ వ్రాసి-నా పెళ్ళయిన కొత్తలో చాల జోరుగా లెటర్సు రాసుకునేవారిమి! అంతకుముందు ఎంతో స్వేచ్ఛగా తిరిగేవారిమి-ఆ రోజులు గుర్తుకు తెచ్చుకుని యిప్పటికీ అమితానందంతో పొంగిపోతాను. సర్లే! అదంతే!

గడచిన జీవితంలోని ఆనందం తిరిగి పొందాలని కోరుకోవడం మానవుని లక్షణం - ఎన్ని సుఖాలు ప్రస్తుతం అనుభవిస్తున్నా-

నా గురించీ, నా ఆరోగ్యం గురించీ అడుగుతూ ఆ మధ్య వ్రాశావు-బాగానే వున్నాను-మీ బావగారీమధ్య క్యాంపులమీద తిరుగుతున్నారు. ఇంట్లో ఒక్కదానినీ వుండవలసి వస్తూంది. ఈ యేకాంత జీవితానికి నేనింకా అలవాటుపడలేదు. ఏమీ తోచదు. మీరంతా దూరంగా వున్నారు. నాకు సాయంగా నీవుంటే ఎంత హాయిగా గడిచిపోయే దీకాలం.

రెండు రోజుల క్రిందటే పద్మ కలిసింది - అక్కడ నుండివచ్చి-ఆమె పుట్టిల్లు యీ వూరే. వచ్చేముందు మా యింటికి వెళ్ళిందట-ఇంట్లో ఎవరికీ నామీద కోపం లేదట. ఎలా వుంటుంది చెప్పు? కూతురు సుఖపడాలని తల్లి దండ్రులకీ సోదరి సుఖపడాలని తోబుట్టువులకూ వుండదా? అంతటివారి అభిమానానికి పాత్రురాలినైనా యిలా మనసు రాయి చేసుకున్నందుకు ఆశ్చర్యంగా వుంది. ఎప్పటికైనా క్షమాపణలు చెప్పుకుంటూను-తువ సారా క్షమిస్తారనే ఆశతో వున్నాను.

ఇక పోతే, క్రొత్త సంగతులు 'యింకేమిటిట!' ఈ పదమేకదూ నేను తరచు వుపయోగిస్తూండడము, నీవదే రెట్టిస్తూండడం-ఇద్దరం నవ్వుకోడం!

ఎంత ఆనందంగా వుండేది?

అన్నట్లు...తమ్ముడూ పెళ్ళి తొందర్లోనైనా చేస్తున్నావా? పెద్దవాడివై పోతున్నావు. అప్పుడు చూసినప్పుడే బాగా పొడుగయ్యావు-నా భుజాలవరకే వుండేవాడివిగదయ్యా! ఏది యేమైనా ఒక్కటిమాత్రం మర్చిపోకూడదు. నీ అర్ధాంగి ఎవరయ్యేదీ నాకు ముందుగా తెలియజేయాలి! ఫైనల్ సెలెక్షను నాది సుమా! ఆడపడచు లాంఛనాలలో నాకూ వాటా వుంది. లేకుంటే మరదలిగారి ముక్కు పిండేస్తా! మరచిపోక తరచు లెటర్స్ రాస్తూండు. అవైనా నా మనసుకు కొంత శాంతిని, ఆనందాన్ని చేకూర్చగలవు - ఎన్నటికీ మరువలేని.

నీ-అక్క!!

ఆమె వ్రాసిన విషయాలు నా మనసులో మరోకసారి కదిలాయి-ఆమె ఎలా వ్రాసినా అందులో ఏదో అందం, ఆనందం కన్పిస్తుంది నాకు.

ఎక్కడకైనా తొందరలో బయలుదేరినప్పుడు తన అలంకారమంతా నా కళ్ళలో చూసుకోడమూ, తన బొట్టును నేను సరిచేయడమూ, గుర్తుకువస్తే అప్పుడు నేనెంత చిన్నవాడనో అనిపిస్తూంది.

పెళ్ళి గురించి ఆమె వ్రాసిన సంగతులు నాలో కొన్ని దాచుకున్న భావాలు బయటపడటానికి అవకాశమిచ్చాయి.

సుధ గురించి నా ఆలోచనలు స్వర్గాన్ని అధిగమింపజేస్తాయి. సుధ విషయం ఆమెకు రాయాలి! నేనెంత స్వార్ధపరుడినో సుధని పొందడంలోకూడ ఆమెకు విశదపరచాలి!

× × ×

అక్కకు-

సుధని స్వంతం చేసుకోవాలని వుంది-చేసుకుని తీరతానుకూడ. సుధ అంగీకారమే నాయీ ధైర్యానికి, ఆనందానికి కారణం.

ఇన్నాళ్ళ మన పరిచయంలో నేనేదైనా విషయం నీవద్ద దాచానంటే ఇదే - ఎందుకో యీ విషయం ఎప్పుడో చెప్పాల్సిందనుకుంటూంటాను-చెప్పలేను!

అందాన్ని చూసి కాకపోయినా ధనాన్ని చూసి మోసపోయాననుకుంటావు. వారి పరిస్థితిని నీవు తెల్సుకుంటే-ఏంచేయను ఆ రెండిటిలో యే ఒక్కదాన్ని కూడ నేనెప్పుడూ పెద్దగా ఆశించలేదు. నాకు కావలసినది నా ఆనందం, శాంతి, బాధ, అన్నీ సమానంగా పంచుకునే సమ భాగిని - ఈ విషయంలో నా అభిప్రాయం మార్చుకోనని, మార్చుకోలేనని చెప్పగలను నీ కాబోయే మరదలిలో వంపులు, విలువలు, నీ వెప్పుడైనా గమనించవచ్చు. ముఖ్యంగా నీ సెలక్షనుకి సరిగా సరిపోగలదు. వీణలో ఆమెకున్న నేర్పు నిన్నెప్పుడూ గుర్తుచేస్తుంది-పాడగా వినలేదు - మాటనుబట్టి పాటకూడ బాగుంటుందనే భావన. ఎంత అదృష్టవంతుణ్ణి! మనసారా దీవించుమరీ.

ఇలా చాలా వ్రాయాలనిపిస్తుంది. కానీ ఆ వూహాలు భావాలు అప్పుడే పొందుపరచలేక ఏదోగా అనేక విషయాలు వ్రాసి పూరుకున్నాను.

× × ×

కాలప్రవాహంలో మానవ జీవితం ఎన్నో వంపులు తిరిగే వుంటుంది-ఎన్నో సమస్యలు! ఎన్నో ఆనందాలు!

అరకువేలీలోవున్న సౌందర్యాన్నంతా కళ్ళలో నింపుకుని-సుధా, నేను వచ్చేసరికి చాల రాత్రయింది.

సాయంకాలం పోస్టుమాన్ పడవేసి వెళ్ళిన లెటర్ ఆత్రంగా ఎదురు చూస్తూంది.

తమ్ముడికి-


సంతోషవార్తలు! చెప్పేదా? Sweets కావాలని గోలపెడతే నే వచ్చిన తర్వాతనే. ఇంత సంతోషం


నాణ్యమునకు ప్రసిద్ధిచెందినది.
మీరు బట్టలను ఖరీదు చేయునప్పుడు వాటిమీద
''గ్లోబ్ టెక్స్'' మార్కు గమనించ ప్రార్థన.
GLOBETEX
టెక్స్‌టైల్ మిల్స్ కార్పొరేషన్
పి. బి. నెం 125. పోస్ట్ : : ఈరోడ్డు (S. I)

AMBASSADOR

AMBASSADOR ELECTRIC MOTORS

& PUMPS





*EXCELLANT PERFERMANCE.
*LOW CURRENT CONSUMPTION.
*LONG LIFE.

OUR RANGE OF PRODUCTS

*ELECTRIC MOTORS.
FROM 1 H.P. TO 10 H.P.
*CENTRIFUGAL PUMPS.
*AGRICULTURAL IMPLIMENTS.

MANUFACTURERS

AMBASSADAR INDUSTRIES
12/209, METTUPALAYAM ROAD, : : COIMBATORE-2.
Telephone : 31083 & 25240

యింకెక్కడనుండి వస్తుంది? మొన్న నొకసారి మీ బావగార్ని రిసీవ్ చేసుకుందికి స్టేషనుకు వెళ్ళేసరికి మా అన్నయ్య కనుపించాడు. గతుక్కుమన్నాను. జీవితంలో ఎప్పుడూ అంతగా భయపడలేదు. మా కనులు కల్సుకున్న సమయంలో నా కళ్ళలో నీరు గిర్రున తిరిగింది. యేమైనా మాట్లాడి క్షమాపణలు చెప్పుకోవాలనుకున్నాను-ఎప్పుడో వదిలివచ్చిన బంధం దగ్గరయింది.

'అన్నయ్యా!' అన్నాను ఆత్రంగా - నా నుండి తప్పించుకోబోతున్న అతను వెనుదిరిగాడు-ప్లాట్ ఫారం మీద జనం వింతగా చూడ్డం మొదలుపెట్టారు. ఆ పిలుపులోని ఆవేదన అర్థంకాక! వెయిటింగ్ రూమ్‌లో అంతా చెప్పి ఏడ్చేశాను. అందరూ అనుకున్న ఆయుధం కాదా యేడ్పు-నాలోవున్న ఆవేదన, ఆందోళన, బాధ, క్షమ-అన్నీ యేకమైనాయా క్షణాన. అన్నయ్యకూడ ఎంతగానో కమిలిపోయాడు. ఎంత కఠినంగా ప్రవర్తించినా అంత మెత్తటి మనసున నేనెన్నడూ చూడలేదు తమ్ముడూ! ఇంతలో మీ బావగారు రానేవచ్చారు_ వారిద్దరినీ ఎలా కలపాలా అన్న నా సంశయమే లేకపోయింది. అన్నయ్యే మాట్లాడాడు ముందు. ఆయన కూడ సంతోషంగానే మాట్లాడారు. అన్నయ్య ఆహ్వానం నాలోవున్న స్వార్థాన్ని నలిపి పిప్పిచేసింది. మళ్ళీ మా యింట్లో నాకు స్థానమేర్పడింది - నాకిది మహదానందం కదూ? మళ్ళీ మీ కూరు రావల్సిన అవసరం యేర్పడింది_వస్తాను.

రెండో శుభవార్త చెప్పేదా? అమ్మో! చెప్పకూడదు, నాకంటె చిన్నవాడివికదూ! స్వల్పకాలంలోనే తెలియజేస్తాగా_నీకే తెలుస్తుందికూడ.

అంతవరకూ సస్పెన్స్‌లో_

నీ—'అక్క'

ఏమిటా శుభవార్త అన్న ఆలోచనలో పడ్డాక తక్కువకాలంలోనే మెదడుకు తట్టింది అసలు సంగతి.

ఎగిరిగంతేశాను ఆనందంతో ఉక్కిరి బిక్కిరై—ఆమె తల్లికాబోతుంది! ఎంతటి శుభవార్త! చూడాలి! ఆమెను చూడాలన్న ఆతృత అధికమైంది, మాతృమూర్తి స్థానాన్ని పొందేముందు ఆమెను తప్పక చూడాలి!!

నెలతిరగకముందే మరో ఉత్తరంవచ్చింది ఆమె నుండి—తను పుట్టింటికి వస్తున్నట్లు—

వచ్చినరోజే కలిశాను—కళగా, నిండుగావుందిముఖం భారంగావుంది శరీరం.

రోజులు గడుస్తున్నాయి. ఒకేవూళ్లో వున్నా, రోజూ కల్సుకోలేని నిస్సహాయత—దూరంలోవుండే మాధుర్యం, ఆప్యాయతో—చూచాయిగా కల్పిస్తున్నాయి.

ఆవిడ ప్రసవించిందని తెల్సి ఆతృతగా వెళ్ళిచూశాను—తల్లినీ రెండురోజుల పసికందునీ — ఆడపిల్లయినా ఆమెముఖంలో ఎంతో తృప్తికనుపించింది. దగ్గరగా వెళ్లబోయాను. ఆమె సౌంజ్ఞతో ఆగిపోవలసివచ్చింది.




పాప అచ్చు తల్లిపోలికే — తెల్లగా బొద్దుగా వుంది. ముద్దులొలుకుతూ—

'అప్పుడే ఎంత తాపత్రయమో తమ్ముడికి!' ఆమె మాటల్లోని అర్థాన్ని గ్రహించి నవ్వుకున్నాను. అప్పుడే ఆమెలో ఎంతోమార్పువచ్చినట్లయింది. సుధ జ్ఞాపకమొచ్చింది. అమ్మో! అనుకున్నా—ఈవిషయం ఎలాగైనా ఆమెకు చెప్పాలి.

కొద్దిరోజులుపోయాక సమయం చూసి సుధ విషయం ఆమెకు చెప్పి ఒప్పించాలనుకున్నాను.

రోజులు గడుస్తూనేవున్నాయి. ఎర్రటి సూర్యుడు, తెల్లటిచంద్రుడు, నల్లటి చీకటి, తమపనిని తాము నిర్వర్తిస్తూనే వున్నాయి.

'నేనింక కొద్దిరోజులలో వెళ్లిపోతాను.' అందామె ఒకసారి అకస్మాత్తుగా—

'ఏం? అంత తొందర? వుండరాదూ'

అనబోయాను—భావాలన్నీ గొంతులోనే మిగిలపోయాయి. ఆమె పెండ్లయిన ఆడది! మాతృస్థానాన్ని సంపాదించుకుంది. ఆమె మీదుండే మునుపటి చనువు వ్యక్తపర్చలేకపోయాను. నాలోవున్న ఉత్సాహమంతా అడుగంటిపోయింది. మనసులో ఎంతో మదనపడ్డాను. ఆమెలోకూడ బాధను చూశాను. బాధతో బరువెక్కిన రెప్పలు నెమ్మదిగా క్రిందికి దిగాయి.

× × ×

పిల్లల తల్లిలావచ్చి ఆగింది రైలుబండి సందడిగా—ఆమెను తనతో తీసుకుపోతున్నందుకు కాబోలు ఆనందంగా పెద్ద కేక వేసింది.

'జాగ్రత్త తమ్ముడూ! మర్చిపోకు! ఉత్తరాలువ్రాస్తూండేం?' ఆమెమాటలు వినిపించుకునే పరిస్థితిలో లేను—మాటలు గాలిలో కల్సిపోతున్నాయి. రైలుకూత యిద్దరినీ వేరుచేసింది. చెప్పాలనుకున్న విషయాలు, చూడాలనిపించే ప్రశాంతత మనసులో మిగిలిపోగా దూరంగా విడిపోతున్న రెండుభౌతిక దేహాలమధ్యస్థంలో నాల్గు కన్నీటి బిందువులు అడ్డునిలిచాయి—ప్రేమకు, అనుబంధానికి, అభిమానానికీ మచ్చుతునకలుగా—తను కవ్యగావున్నపుడు మేము తీయించుకున్నఫోటో, సుధ్యమాధుర్యప్రేమ, నన్నొంటరి కానీలేదు — ఆమె దూరమైనా—